స్వామి వివేకానంద జీవితం యువతకు ఆదర్శం


జ్యోతి వెలిగించి యువజనోత్సవాలను ప్రారంభిస్తున్న పాలనాధికారి సత్యశారద, చిత్రంలో ఎంపీ కావ్య తదితరులు, ✦ బాలికల నృత్య ప్రదర్శన

వరంగల్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: ప్రపంచంలోని యువతకు స్వామి వివేకానంద జీవితం ఆదర్శమని వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డా.కడియం కావ్య పేర్కొన్నారు. శనివారం పోతన ఆడిటోరియంలో వరంగల్ జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యువజనోత్సవాలు జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ కావ్య, జిల్లా పాలనాధికారి డా.సత్యశారదతో కలిసి కార్యక్రమం ప్రారంభించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్య మాట్లాడుతూ.. యువతలోని ప్రతిభను వెలికితీయడానికి యువజనోత్సవాలు దోహదం చేస్తాయన్నారు. ఓరుగల్లు జిల్లా కవులు, కళాకారులకు నిలయమని పేర్కొన్నారు. చదరంగం ఒలింపియాడ్‌లో ఓరుగల్లు జిల్లాకు చెందిన గ్రాండ్‌మాస్టర్ ఇరిగేశి అర్జున్, పారిస్ పారా ఒలింపిక్స్‌లో దీప్తి అద్భుతమైన ఆటతీరుతో పతకాలు గెలిచారని గుర్తుచేశారు. కలెక్టర్ డా.సత్యశారద మాట్లాడుతూ. . రాష్ట్రంలో రెండో అత్యధిక యువ టూరిజం క్లబ్‌లను నమోదు చేసి రాష్ట్రస్థాయిలో బహుమతి పొందామన్నారు. అనంతరం ఇటీవల నిర్వహించిన సైన్స్ మేళా, ఇన్నోవేషన్ కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచిన వారికి జ్ఞాపికలు, ధ్రువపత్రాలు అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన 'సేవ్ ది గర్ల్స్' అనే ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవరావు, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్, ఒలింపిక్ సంఘం కార్యదర్శి కైలాస్‌యాదవ్, జాతీయ యూత్ అవార్డు గ్రహీత పర్శరాములు, క్రీడలశాఖ సిబ్బంది మౌనిక, రాజేందర్, సుమన్, రమేశ్ పాల్గొన్నారు.


జీవన శైలి.. లయ తప్పొద్దు

నేడు ప్రపంచ హృదయ వ్యాధుల నివారణ దినం

ఆదివారం ప్రత్యేకం

గుండె జబ్బులు వచ్చిన తర్వాత పరుగులు తీయడమే తప్ప అవి రాకుండా నివారించే విధానాలపై చాలామంది ఆసక్తి చూపడం లేదు. ఈ కారణంగానే గుండెపోటుకు గురయ్యే వారి సంఖ్య పెరిగిపోతోంది. గుండె శస్త్రచికిత్సల సంఖ్య పెరుగుతోంది. ఈ పరిస్థితికి తావులేకుండా జీవన శైలిలో మార్పులతో ప్రకృతితో కలిసి జీవనం సాగించడం ద్వారా గుండెను జీవితాంతం సురక్షితంగా ఉంచుకోవచ్చని ప్రకృతి వైద్యులు సూచిస్తున్నారు. నిత్య వ్యాయామంతో బరువు నియంత్రణలో ఉంచుకోవడంతో పాటు కొవ్వును కరిగించే ఆహార పదార్థాలు తీసుకోవాలని సూచిస్తున్నారు. నేడు ప్రపంచ గుండె వ్యాధుల నివారణ దినం సందర్భంగా కథనం..

-న్యూస్‌టుడే, ఎంజీఎం ఆసుపత్రి



తృణధాన్యాలు
కొర్రలు, సజ్జలు, జొన్నలు, బ్రౌన్ రైస్, ఓట్స్ వంటివి తీసుకోవాలి. బార్లీ, బీన్స్, కాయ ధాన్యాలు, శనగలు, చిక్కుళ్లు ఎక్కువగా తినాలి. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి.. రక్తంలో చక్కెరను నియంత్రిస్తాయి.

ఆకు, కాయగూరలు
బచ్చలికూర, కాలీఫ్లవర్, టమాట, క్యాబేజీ, క్యారెట్, పాలకూర, వంటి తాజా కూరగాయల్లో విటమిన్లు, ఖనిజాలు, పీచుపదార్థాలు సహా పోషకాలు పుష్కలంగా ఉంటాయి. బరువును నియంత్రించడానికి సహాయపడతాయి.

వ్యాయామం అవసరమే
శరీర వ్యాయామాన్ని జీవితంలో భాగం చేసుకోవాలి. నిపుణుల పర్యవేక్షణలో యోగా చేయడం ద్వారా అధిక రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. గుండెకు మేలు చేస్తుంది.

బెర్రీలు
స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్బెర్రీలు వంటివి యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు, పాలీఫెనాల్స్‌తో నిండి ఉంటాయి. ఇవి ఆక్సీకరణ, ఒత్తిడి, వాపు, గుండె జబ్బుల ప్రమాదాన్ని నివారిస్తాయి. సి విటమిన్ అధికంగా ఉండే పండ్లు తీసుకోవాలి.

గ్రీన్ టీ
యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. జీవక్రియను పెంచడం, శరీర కొవ్వును నియంత్రించడం, ఇన్సులిన్ సెన్సిటివ్ మెరుగుపర్చి బరువును నియంత్రిస్తుంది.

చేపలు, నూనెలు
మాకెరెల్, సార్డినెస్, ట్యూనా వంటి చేపల్లో ఉండే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ట్రైగ్లిజరైడ్‌లు మంటను తగ్గిస్తాయి. గుండె లయను మెరుగుపరుస్తాయి.

వెల్లుల్లి
రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. ప్రతి రోజు 1-2 గ్రాముల వెల్లుల్లి దంచి పాలలో వేసి మరిగించి తాగడంతో గుండెకు బలంతో పాటు, చర్మరోగాలు, కీళ్లనొప్పులు తగ్గుతాయి.

వాల్‌నట్‌లు
వాల్‌నట్‌లు, బాదం, పిస్తా, గుమ్మడి, పొద్దుతిరుగుడు గింజలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. ఫైబర్, పొటాషియమం, మెగ్నీషియం లభిస్తాయి. అవిసె గింజల్లో ఉండే ఫైబర్, ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ కొలెస్ట్రాల్, మంటను తగ్గిస్తాయి.

ప్రకృతి జీవన విధానాన్ని అనుసరిస్తున్నా..



- అచ్చ వినోద్‌కుమార్, విద్యానగర్ కాలనీ, వరంగల్

గుండె సంబంధిత సమస్య రాగానే ఓపెద్ద ప్రైవేటు ఆసుపత్రిలో చూపించుకున్నాను. మా కూతురు ప్రకృతి వైద్యురాలు కావడంతో నా జీవన విధానం, ఆహార అలవాట్లను మార్చేసింది. తృణ ధాన్యాలు, పిస్తా, బాదం, వాల్‌నట్, చిక్కుళ్లు ఉండేలా చూస్తాను. అన్నం, చక్కెర, ఉప్పు పూర్తిగా తగ్గించాను. ఇప్పుడు ఎలాంటి సమస్యలు లేవు.

పూర్వీకుల నుంచి నేర్చుకోవాలి..



- డాక్టర్ మైదం రాజు, ఆయుష్ వైద్యులు

మన పూర్వీకుల ప్రకృతి జీవన విధానానికి మనం దూరంగా ఉండటం వల్లనే గుండె జబ్బులు వస్తున్నాయి. మంచి ఆహారం, నిద్ర అవసరం. ఆందోళన, ఒత్తిడికి దూరంగా ఉండాలి. ఉప్పు, చక్కెర, వరి అన్నం వదిలి తృణ ధాన్యాలు తీసుకోవాలి, ధ్యానం, యోగాసనాల ద్వారా గుండె జబ్బుల నుంచి బయటపడొచ్చు.


కేఎంసీ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిలో గుండె వైద్యం కోసం వరుస కట్టిన రోగులు

నేడు కేఎంసీలో అవగాహన

ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఆదివారం వరంగల్ కాకతీయ వైద్య కళాశాలలోని ఎన్ఆర్ఐ భవన్‌లో తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్, శ్రీనివాస హార్ట్ ఫౌండేషన్ సంయుక్తంగా సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీనివాస హార్ట్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ రామక శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 7 గంటల వరకు వివిధ వర్గాల వారికి అవగాహన కార్యక్రమం ఉంటుందన్నారు.

కేఎంసీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో జనవరి నుంచి ఇప్పటివరకు చికిత్స వివరాలు	కార్డియాలజీ ఓపీ	యాంజియోగ్రామ్	స్టంట్లు	2డి ఏకో పరీక్షలు	ఈసీజీ పరీక్షలు
	25,444	634	212	22,980	16,522

జాతీయ లోక్ అదాలత్‌లో 6,294 కేసులు పరిష్కారం


కక్షిదారులకు తీర్పు ప్రతులను అందజేస్తున్న వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలాగీతాంబ, చిత్రంలో హనుమకొండ జిల్లా ఇన్‌ఛార్జి ప్రధాన న్యాయమూర్తి అపర్ణాదేవి

వరంగల్ న్యాయవిభాగం, న్యూస్‌టుడే: వరంగల్ జిల్లా న్యాయస్థాన సముదాయంలోని కోర్టులు, నర్సంపేటలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 6294 కేసులు పరిష్కారమయ్యాయి. కేసుల పరిష్కారం కోసం దాదాపు తొమ్మిది బెంచ్‌లను ఏర్పాటు చేశారు. ప్రతిచోట ఒక న్యాయమూర్తిని ప్రిసైడింగ్ అధికారిగా.. ఒక న్యాయవాది సభ్యుడిగా కూర్చొని కేసులు పరిష్కరించారు. అందులో సివిల్ కేసులకి సంబంధించినవి 106, నేరపూరితమైనవి 3,771, బ్యాంకు 40, విద్యుత్తు సంబంధిత కేసులు 2,311 ఉన్నాయి. వాటితో పాటు 66 మోటారు ప్రమాద కేసులను పరిష్కరించి బాధిత కుటుంబ సభ్యులు, బాధితులకు దాదాపు రూ.3,54,30,000లు ఇచ్చేలా ప్రమాద బీమా సంస్థలతో న్యాయమూర్తులు మాట్లాడారు. ఈ మొత్తాన్ని జిల్లా కోర్టు ఖాతాలో త్వరలో జమ చేయనున్నారు. లోక్ అదాలత్ కార్యక్రమాల్లో న్యాయమూర్తులు జి.ప్రేమలత, మనీషా శ్రవణ్ ఉన్నమ్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సాయికుమార్, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు తీగల జీవన్ గౌడ్, మామునూరు ఏసీపీ తదితరులు పాల్గొన్నారు.

15 రోజుల్లో న్యాయం: ఓ కేసు నమోదైన 15రోజులకే ముగిసింది. బాధితులకు లోక్ అదాలత్‌లో డబ్బులు అందజేశారు. తనకు రాధిక నుంచి రావాల్సిన రూ.20 లక్షలు ఇప్పించాలంటూ రమేశ్‌కుమార్ వరంగల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఈ నెల 13న కేసు దాఖలు చేశారు. వచ్చేనెలలో కేసు విచారణ ఉండగా న్యాయమూర్తి ఎం.సాయికుమార్ ఇరుపక్షాల వారిని లోక్ అదాలత్‌కు పిలిపించారు. వారితో మాట్లాడి సమస్య పరిష్కరించారు. రమేశ్‌కుమార్‌కు రూ.11 లక్షలు ఇప్పించి కేసు కొట్టివేశారు.

1న డీఈఈ సెట్ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన

వరంగల్ విద్యావిభాగం, న్యూస్‌టుడే: డీఈఈ సెట్-2024లో అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన అక్టోబరు 1న డైట్ కళాశాలలో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ కె.నారాయణరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ప్రీ ఎడ్యుకేషన్ కోర్సుల్లో ప్రవేశాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. గతంలో సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరు కానివారు మాత్రమే పాల్గొనాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 90304 92595 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

పల్లె ఓటర్ల జాబితా సిద్ధం!

వరంగల్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీ ఎన్నికల కసరత్తులో భాగంగా తొలి అంకం పూర్తయింది. గ్రామ పంచాయతీల్లోని వార్డుల వారీగా ఓటరు తుది జాబితాను శనివారం జిల్లా అధికారులు వెల్లడించారు. జిల్లాలోని మూడు శాసనసభ నియోజకవర్గాల పరిధిలో 11 మండలాలున్నాయి. వీటి పరిధిలో 325 గ్రామ పంచాయతీలు, 2,828 వార్డుల్లో మొత్తం 3,89,052 ఓటర్లు ఉన్నట్లు అధికారులు లెక్కతేల్చారు. శాసనసభ ఎన్నికలు ప్రామాణికంగా 2024 ఫిబ్రవరిలో ప్రచురించిన తుది జాబితా ఆధారంగా పంచాయతీ ఎన్నికల ముసాయిదా ఓటరు జాబితా తయారుచేశారు. ఓటరు జాబితాపై ఈ నెల 21 వరకు అభ్యంతరాలను స్వీకరించారు. ఎన్నికల ప్రకటన వచ్చే వరకు ఓటు నమోదు చేసుకునేందుకు ఎన్నికల సంఘం మరోసారి అవకాశం కల్పించనుంది.

మండలాల వారీగా వివరాలు..

మండలం	పంచాయతీలు	వార్డులు	మొత్తం
చెన్నారావుపేట	30	258	31,503
దుగ్గొండి	34	282	36,783
గీసుకొండ	21	188	28,334
ఖానాపూరం	21	184	27,772
నల్లబెల్లి	29	252	30,985
నర్సంపేట	27	238	33,293
నెక్కొండ	39	340	45,637
పర్వతగిరి	33	288	39,137
రాయపర్తి	40	342	45,558
సంగెం	33	286	41,166
వర్ధన్నపేట	18	170	28,884
మొత్తం	325	2,828	3,89,052

మహిళా ఓటర్లే ఎక్కువ..

తుది జాబితా ప్రకారం.. మొత్తం 3,89,052 ఓటర్లలో 1,97,808 మహిళా ఓటర్లుండగా.. 1,91,235 పురుష ఓటర్లున్నారు. ఇతరులు 9 మంది ఉన్నారు. పురుషుల కన్నా.. 6,593 మంది మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. జిల్లా పరిధిలోని మొత్తం 11 మండలాల్లో మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. పలు పంచాయతీల్లో ముసాయిదా ఓటర్ల జాబితాలో చోటచేసుకున్న పొరపాట్లను పరిశీలించి అధికారులు సవరించారు.

కాసులిస్తే సరే.. లేదంటే తిరకాసు!

కార్పొరేషన్, న్యూస్‌టుడే


కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయం

గ్రేటర్ వరంగల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు, క్షేత్రస్థాయి ఉద్యోగుల తీరుతో సాధారణ, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డబ్బులిస్తే సరే.. లేదంటే చిన్న చిన్న కారణాలను చూపుతూ. . భవన నిర్మాణ అనుమతులు తిరస్కరిస్తున్నారు. కిందిస్థాయి ఉద్యోగులను కట్టడి చేయాల్సిన ఉన్నతాధికారి తీరు సైతం ఇలాగే ఉండటం గమనార్హం. దీంతో కాశీబుగ్గ, కాజీపేట సర్కిల్ కార్యాలయాల చుట్టూ దరఖాస్తుదారులు ప్రదక్షిణలు చేస్తున్నారు. రాష్ట్ర పురపాలిక శాఖ, టీఎస్-బీపాస్ నిబంధనల ప్రకారం 21 రోజుల్లో భవన నిర్మాణ అనుమతులు (బిల్డింగ్ పర్మిషన్లు) ఇవ్వాలి. లేదంటే తిరస్కరించాలి. అకారణంగా ఆలస్యం చేస్తే సంబంధిత అధికారి, ఉద్యోగులకు జరిమానాలు విధించాలనే నిబంధనలున్నాయి. కొన్ని నెలలుగా భవన నిర్మాణ అనుమతి దస్త్రాల పరిష్కారం, పెండింగ్‌లపై సిటీప్లానర్, కమిషనర్ సమీక్షించడం లేదు. దీంతో సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

ఇవిగో సాక్ష్యాలు

- రంగశాయిపేట శివారు గణేశ్‌నగర్‌లో ఓ ఉద్యోగి 245 గజాల స్థలంలో భవన నిర్మాణ అనుమతికి దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటికే రెండుసార్లు తిరస్కరించారు. మూడోసారి మళ్లీ కాలనీ అంతర్గత రోడ్డు తనఖా పెట్టలేదని అనుమతి ఇవ్వలేదు.
- ఉర్సు, కరీమాబాద్ ప్రాంతాల్లోని ఇద్దరు పేదలు 70 గజాల్లోపు స్థలంలో రూపాయి అనుమతికి దరఖాస్తు చేసుకున్నారు. ఎలాంటి కారణాలు చూపకుండానే వారి దస్త్రాలు పక్కన పడేశారు.
- హనుమకొండ గోపాల్‌పూర్‌లో ఓ వ్యాపారి 234 గజాల స్థలంలో భవన నిర్మాణ అనుమతి కోసం దరఖాస్తు చేయగా.. రెండుసార్లు క్షేత్రస్థాయి ఉద్యోగి పరిశీలించారు. డబ్బులు ఇవ్వకపోవడంతో కొర్రీలు పెట్టారు.
- మడికొండ విలీన గ్రామంలో రూపాయి అనుమతి ఎందుకు తిరస్కరించారని దరఖాస్తుదారుడు నిలదీసినందుకు దస్త్రం తిరస్కరించారు.
- హనుమకొండ రెడ్డిపురం శివారులో ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులకు 2017లో ఎల్ఆర్ఎస్(ల్యాంగ్ రెగ్యులరైజేషన్ స్కీం) ఉన్నప్పటికీ మాస్టర్ ప్లాన్ నిబంధనల పేరుతో తిరస్కరించారు. 'కుడా'కు లేఖ రాసి సందేహాలు నివృత్తి చేయకుండానే తిరస్కరించడంపై దరఖాస్తుదారులు అధికారులను నిలదీశారు.

2న చదరంగం పోటీలు

వరంగల్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: వరంగల్ చదరంగం సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాస్థాయి ర్యాంకింగ్ టోర్నీ పోటీలు ఉంటాయని నిర్వహణ కార్యదర్శి కన్నా తెలిపారు. అక్టోబరు 2న హనుమకొండ కేఎల్ఎన్ రెడ్డి కాలనీలోని తుశారా ఉన్నత పాఠశాలలో పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన క్రీడాకారులు పాల్గొనాలని కోరారు. పూర్తి వివరాలకు ఫోన్ నంబరు 90595 22986 సంప్రదించాలన్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు పదోన్నతులు


సంతోషి, ఉమ్మడి జిల్లా ప్రాసిక్యూషన్ డిప్యూటీ డైరెక్టర్

వరంగల్ న్యాయ విభాగం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్‌గా ఎం.సంతోషి నియమితులయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 మంది పబ్లిక్ ప్రాసిక్యూటర్ల(పీపీ)లకు పదోన్నతి కల్పించి బదిలీలు చేస్తూ రాష్ట్ర ప్రత్యేక చీఫ్ సెక్రటరీ రవిగుప్తా ఆదేశాలు జారీ చేశారు. మహబూబాబాద్ జిల్లా సహాయక సెషన్స్ కోర్టులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్న ఎం.సంతోషికి గ్రేడ్-1 పదోన్నతి కల్పించి వరంగల్ ఉమ్మడి జిల్లా ఎస్సీ, ఎస్టీ న్యాయస్థానానికి పీపీగా బదిలీ చేశారు. అలాగే ఈమె ఉమ్మడి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ప్రాసిక్యూషన్‌గా కొనసాగనున్నారు. హనుమకొండ ప్రధాన సహాయక సెషన్ కోర్టులో పీపీ గ్రేడ్-2గా పని చేస్తున్న జి.భద్రాద్రి రంగారెడ్డి జిల్లా ఎస్సీ, ఎస్టీ కోర్టు గ్రేడ్-1 పీపీగా.. వరంగల్ సహాయక సెషన్స్ కోర్టు పీపీగా పనిచేస్తున్న ఎల్‌హెచ్ రాజేశ్వర్‌రావు మహబూబ్‌నగర్ జిల్లా ఎస్సీ, ఎస్టీ కోర్టు పీపీ గ్రేడ్-1గా వెళ్తున్నారు.

ఆస్తిపన్ను ఆదాయం పెంచండి


బల్దియా సమావేశ మందిరంలో భువన్ యాప్ సర్వే తీరును ల్యాప్‌టాప్‌లో పరిశీలిస్తున్న కమిషనర్, అధికారులు, ఉద్యోగులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: గ్రేటర్ వరంగల్ పరిధిలో ప్రతి ఇంటిని పరిశీలించండి, ఆస్తిపన్ను హెచ్చుతగ్గులను పునఃపరిశీలన చేసి ఆదాయం పెంచే విధంగా చూడాలని కమిషనర్ డా.అశ్విని తానాజీ ఆదేశించారు. బుధవారం సాయంత్రం బల్దియా సమావేశ మందిరంలో భువన్ యాప్ సర్వే, క్షేత్రస్థాయిలో పరిశీలన, పన్ను మదింపు సవరణల పురోగతిని సమీక్షించారు. నగరంలోని 66 డివిజన్ల ఆస్తిపన్ను అసెస్‌మెంట్ సమాచారాన్ని సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్(సీజీజీ) వెబ్‌సైటులో ఉందని, దీని ఆధారంగా భువన్ యాప్ సాంకేతిక సమాచారాన్ని పరిశీలించాలని కమిషనర్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర పురపాలక శాఖ జారీ చేసిన నిబంధనల ప్రకారం ఆస్తిపన్నుల నవీకరణ చేపట్టాలన్నారు. సీజీజీ, భువన్ యాప్ డేటా ప్రకారం గ్రేటర్ వరంగల్ పరిధిలో 2979 ఆస్తిపన్నులు నవీకరించాలని, వీటిని తొందరగా పూర్తి చేయాలని కోరారు. సమావేశంలో అదనపు కమిషనర్ రాజేందర్‌రెడ్డి, ఉప కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్, పన్నుల అధికారి బిర్రు శ్రీనివాస్, ఆర్వోలు శ్రీనివాస్, షహజాది బేగం, ఐటీ మేనేజర్ రమేశ్, ఆర్ఐలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

వరంగల్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: హైదరాబాద్ క్రికెట్ సంఘం(హెచ్‌సీఏ) సహకారంతో వరంగల్ జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్రస్థాయి శనివారం ప్రారంభమయ్యాయి. వరంగల్ నగర శివారులోని మొగిలిచర్ల మైదానంలో నిర్వహిస్తున్న అండర్-19 క్రికెట్ పోటీలను కుడా(కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ) ఛైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓరుగల్లు కేంద్రంగా 'కుడా' ఆధ్వర్యంలో క్రికెట్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ క్రికెట్ సంఘం కార్యదర్శి చాగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. పూల్ 'ఏ'లో వరంగల్, మెదక్, నల్లగొండ, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాల జట్లు, పూల్ 'బీ'లో ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జట్లు ఉన్నాయన్నారు. ఈ నెల 30 వరకు పూల్ ఏ, అక్టోబరు 1 నుంచి 3 వరకు పూల్ బీ జట్లు లీగ్, నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు ఆడుతాయన్నారు. అక్టోబరు 4, 5 తేదీల్లో సెమీస్, ఫైనల్స్ ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో క్రికెట్ సంఘం ప్రతినిధులు ఉపేందర్, ఖాజా, రాము, కుమార్, మాజీ కార్యదర్శి మార్నేని ఉదయభానురావు, ప్రభాకర్, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

తొలి మ్యాచ్‌లో ఓటమి: టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న మహబూబ్‌నగర్ జట్టు 34.5 ఓవర్లలో 121 పరుగులకు ఆలౌట్ అయ్యింది. జట్టులో అహ్మద్ 38 పరుగులు చేశాడు. ఛేదనలో వరంగల్ జట్టు 29.4 ఓవర్లలో 87 పరుగులకు కుప్పకూలింది. 34 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. మహబూబ్‌నగర్ బౌలర్ ముజీబ్ 3 వికెట్లు, అహ్మద్ 2 వికెట్లు తీశారు.



క్రికెటర్ల పరిచయ కార్యక్రమంలో 'కుడా' ఛైర్మన్ వెంకట్రాంరెడ్డి


5 వికెట్ల తేడాతో నల్గొండ విజయం: కోమటిపల్లి క్రికెట్ మైదానంలో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన మెదక్ జట్టు 21.2 ఓవర్లలో 53 పరుగులకు ఆలౌట్ అయ్యింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన నల్గొండ జట్టు 13.3 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 55 పరుగులు చేసి విజయం సాధించింది. విష్ణువర్ధన్ 37 పరుగులతో పాటు 3 వికెట్లు తీసి రాణించాడు.

నేటి మ్యాచ్‌లు
29న వరంగల్ X మెదక్ (మొగిలిచర్ల మైదానం),
నల్గొండ X మహబూబ్‌నగర్ (కోమటిపల్లి మైదానం)

ఆకాశమే హద్దుగా పర్యాటకుల కోలాహలం

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పండగల వేళ పర్యాటకుల రాకతో రామోజీ ఫిల్మ్‌సిటీ సందడిగా మారింది. దసరా, దీపావళి పండగలను పురస్కరించుకుని ఈ నెల 26న ప్రారంభమైన వేడుకల్లో నిత్యం ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఫిల్మ్‌సిటీ సందర్శనకు వచ్చి మ్యూజికల్ గ్లో గార్డెన్ అందాలను వీక్షిస్తూ మంత్రముగ్ధులవుతున్నారు. ఫిల్మీ స్ట్రీట్ వీధి షోలు ఆబాలగోపాలాన్ని ఆకట్టుకుంటున్నాయి. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వేడుకల్లో పాలుపంచుకుంటూ చిన్నా, పెద్ద ఉల్లాసంగా గడుపుతున్నారు.

రామోజీ ఫిల్మ్‌సిటీలో సందడే సందడి






సరదాసరదా కార్యక్రమాలు, వినోదం పంచే ఏర్పాట్లు ప్రతి ఒక్కరినీ ఆనందడోలికల్లో తేలుస్తున్నాయి. లైవ్ షోలు మధురానుభూతిని పంచుతున్నాయి. సాయంత్రం వేళల్లో సంతోషాలను ఆస్వాదించాలనుకునే పర్యాటకులు మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి వచ్చి ఆనందిస్తున్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీని సరికొత్త విద్యుద్దీప కాంతుల్లో కళ్లారా వీక్షించి మధుర జ్ఞాపకాలను పదిలం చేసుకుంటున్నారు. స్టూడియో టూర్‌తో ఫిల్మ్‌సిటీని చుట్టేస్తూ సినీమాయను ఆస్వాదిస్తున్నారు. రాజసం ఉట్టిపడేలా సాగే కార్నివాల్ పరేడ్, సంభ్రమాశ్చర్యాలను కళ్లముందుంచే తెప్ప మోషన్ క్యాప్చర్, వర్చువల్ షూట్ ఇలా.. అనుక్షణం ఆనంద విహ్వలతలతో పండగ వేళ చిన్నాపెద్దా ఆనందిస్తున్నారు. ఇంకెందుకు ఆలస్యం.. మీరూ రామోజీ ఫిల్మ్‌సిటీ సంబరాల్లో పాలుపంచుకోవచ్చు పదండి.

రవాణా సౌకర్యం.. రామోజీ ఫిల్మ్‌సిటీలో పండగ సంబరాలకు విచ్చేసే పర్యాటకులకు హైదరాబాద్ నగరంలోని వివిధ ఎంపిక చేసిన ప్రాంతాల నుంచి పికప్, డ్రాపింగ్ సౌకర్యం కల్పిస్తున్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా వేడుకలను ఆస్వాదించేందుకు వచ్చే వారికి ఇది ఎంతగానో దోహదపడుతుంది.

మరిన్ని వివరాలకు..
www.ramojifilmcity.com ఫోన్ నంబర్ 76598 76598ను సంప్రదించవచ్చు.

అవివాహితులకు సువర్ణావకాశం

● **నేడు మేరు/దర్జీ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి, వరంగల్ మేరు సంఘం సంయుక్త సహకారంతో ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్**



మట్వాడా, న్యూస్‌టుడే: తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి.నెట్ మేరు/దర్జీ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ సదుపాయం కల్పిస్తోంది. వరంగల్ ఎల్లంబజార్‌లోని శ్రీరామ మేరు సంఘం భవనంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న వారి కుటుంబీకులు ఆదివారం(సెప్టెంబరు 29) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయో డేటా, ఫొటోలు వాట్సప్ ఫోన్ నంబర్లకు పంపవచ్చు. పూర్తి వివరాలకు 83744 45190, 80080 02165 సంప్రదించవచ్చు.

వ్యాన్ బోల్తా.. 13 ఆవుల మృతి

పాలకుర్తి, న్యూస్‌టుడే: జనగామ జిల్లా పాలకుర్తి మండలం వావిలాల శివారులో శనివారం వేకువజామున ఓ వ్యాన్ బోల్తా పడటంతో 13 ఆవులు మృతి చెందాయి. మరి కొన్నింటికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి హైదరాబాద్‌కు వ్యాన్‌లో ఆవులను తరలిస్తున్నారు. అతివేగం కారణంగా వావిలాల శివారులోని మూల మలుపు వద్ద వ్యాన్ బోల్తా పడింది. వాహనంలో 51 ఆవులు, లేగదూడలు ఉండగా 13 ఆవులు మృతి చెందాయి. మిగతా ఆవులను పోలీసులు పాలకుర్తిలోని గోశాలకు తరలించారు. గాయపడిన ఆవులకు పశువైద్యాధికారులు చికిత్స అందించారు. వాహన డ్రైవర్ పరారీలో ఉన్నాడు. పంచాయతీ కార్యదర్శి అనిల్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతి చెందిన ఆవుల విలువ సుమారు రూ.1.30 లక్షలు ఉంటుందని సమాచారం. సంఘటన స్థలాన్ని వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య, సీఐ మహేందర్‌రెడ్డి సందర్శించారు.

ప్రమాదకరంగా మలుపు: వావిలాల శివారులోని మూలమలుపు ప్రమాదకరంగా మారింది. ఈ నెల 3న ఆర్టీసీ బస్సును లారీ ఢీకొట్టగా.. ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఆరుగురికి గాయాలయ్యాయి.

పదేళ్లు గడిచినా పాత సూచికలేనా!

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు దాటింది. ఉమ్మడి వరంగల్‌ను ఆరు జిల్లాలుగా విభజించారు. ప్రధాన రహదారులపై ఇంకా పాత బోర్డులే దర్శనమిస్తున్నాయి. హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం అనంతసాగర్ వద్ద ప్రధాన రహదారిలో ఇలా ముగింపు, ప్రారంభం బోర్డులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం పేరుమీదే ఉన్న చిత్రం ఇది.



– ఈనాడు, హనుమకొండ

చికెన్ ధరలు
(కిలో వెల రూపాయలలో)

వెన్‌కాబ్	
ఫాం:	125
రిటైల్:	147
డ్రెస్డ్:	213
స్కిన్‌లెస్:	243

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER



అద్భుత వ్యాపార అవకాశాలు మీ పెట్టుబడికి పూర్తి భద్రత, యూట్యూబ్ ఛానెల్ పార్టనర్స్, సాటిలైట్ ఛానెల్ ఫ్రాంచైజీస్ ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటర్స్, Bank FDS, OTT, షార్ట్ ఫిలిమ్స్, షేర్ మార్కెట్, రియల్ ఎస్టేట్, టూరిజం Etc. 8499973335, 7799799567, 7659977788.

నాటుకోళ్ల పెంపకంలో మంచి అనుభవముండి శాస్త్రీయ పద్ధతిలో పెంచుతున్న నాటుకోళ్ల వ్యాపారం పట్ల ఆసక్తి కలవారు సంప్రః ✆ 7993945852.

మహిళలు, నిరుద్యోగులు, చిన్న పెట్టుబడితో హోమ్ బేస్డ్ ప్రొడక్ట్స్ బిజినెస్ ద్వారా ప్రతినెల ఫిక్స్‌డ్ సంపాదన పొందండి. ✆ 7013544075, 7842877904.

SAREES

మావద్ద కంచి, ఆరతి, ధర్మవరం, ఉప్పాడ, వెంకటగిరి, గద్వాల్, పోచంపల్లి, నారాయణపేట, అన్ని రకముల పట్టు చీరలు & బెనారస్, కలకత్తా, సూరత్ ఫ్యాన్సీ చీరలు హోల్‌సేల్‌గా లభించును. Hyd, మియాపూర్ ఆల్విన్ కాలనీ. ✆ 7396099834.

BUILDING CONSTRUCTION

WATER PROOFING

Hi-Tech Water Proofing, All Leakage Works, Tanks, Bathrooms, Slabs, Side Walls, Crock Filling, Pressure Grt. 10Y Gty. ✆ 7095112131.

BEAUTY & PERSONAL CARE

BEAUTY PARLOUR

క్వాంటమ్ క్వీన్స్ సెలూన్ సేల్/ రెంట్ క్వాంటమ్ క్వీన్స్ బ్యూటిపార్లర్‌లో అన్ని సెలూన్ పరికరాలతో అమ్మకం లేదా కిరాయికి ఇవ్వబడును. మా పార్లర్ యందు ఎలక్ట్రికల్ మసాజ్ చేర్, ఫేషియల్స్ కోసం సపరేటుగా క్యాబిన్స్ కలవు. మెనిక్యూర్ చేర్, హెయిర్ వాష్ చేర్, 3 సెలూన్ చేర్స్, A/c లు కలవు. అడ్రస్ : Opp: DIG బంగ్లా లేన్, సుబేదారి, హన్మకొండ. Ph: 9640194689, 8374356003.

WANTED

పార్లర్‌లో పనిచేయుటకు బ్యూటీషియన్స్ కావలెను. & బోటిక్ నందు పనిచేయుటకు కటింగ్ మాస్టర్ కావలెను. సంప్రదించుట 9182900152, 9963886324.

EDUCATION

Physics- IIT- JEE Mains & Advanced/NEET by highly experienced faculty offers online, offline/ home tuitions, seat guarantee. ✆ 9908637070.

రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech, డిప్లొమా, D&B-ఫార్మసీ, D.Ed, B.Ed, B.P.Ed, MBA, MCA, B.Sc(Agri), B.Sc (నర్సింగ్), GNM. Ph:8866977112, 339

Software ట్రైనింగ్- కెరీర్ గైడెన్స్+ లైవ్ ప్రాజెక్ట్+ Internship ఈ నాలుగు కలిపి ఆఫర్ చేస్తుంది. మన Lifeboat Technologies. Python, ఆండ్రాయిడ్, iOS, వెబ్ ఇలా ఏదైనా మన Hanamkonda లో. Call +91 9182259795.

HOME TUITIONS

Result Oriented Tuition Point @ Excise Colony, HNK. Classes from 1 to 10th Home Tuitions మరియు Navodaya Coaching Classes చెప్పబడును. Contact: 6301121203.

FINANCIAL SERVICES

CHITS

Spot Finance on any Property Plots, Flat Etc & Commitment Chits From 5Lakhs to 5Cr. Ph: 7075075689, 6302822638

HEALTH & CARE

HOMEOPATHY

అంజనా హోమియో క్లినిక్ డా॥ పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజిషియన్, న్యూబస్టాండ్ బాలసముద్రం రోడ్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, హన్మకొండ. సంప్రదించండి: 9959638214.

INDUSTRY

MACHINERY FOR SALE

For Sale Machine: Tata Hitachi Zaxis-370, 2017 Model, Good Running Condition. For Granite Quarries. Cell: 92469 31684, 92469 31686.

GEN Samrat హార్వెస్టింగ్ మెషీన్లు, హైడ్రాలిక్, పంపులు, గేర్ బాక్స్‌లు, మోటార్లు, వరికోత మెషీన్లు, విడి భాగాలు. కియరెన్సు సేల్ 50% Dis. Ph:9246249543, 9000688888

PERSONAL CLASSIFIEDS

ముఖ్య గమనిక
2011-2013 వరకు ఉన్న పేషంట్లకు సంబంధించిన Case Sheets తీసివేయుచున్నాము. ఎవరైన తమవారికి సంబంధించిన Case Sheet కావాలి అనుకుంటే 7 రోజులలో సాయి సంజీవిని హాస్పిటల్‌కు వచ్చి తీసుకెళ్ళగలరు.
గమనిక: పైన తెలిపిన ప్రకటన Medico Legal, జనన మరియు మరణాలకు సంబంధించిన Case sheets లకు వర్తించదు.
ఇట్లు: సాయి సంజీవిని హాస్పిటల్ యాజమాన్యం
11-8-99/44/A(8), నర్సింహాపురి కాలని, కొత్తపేట, హైదరాబాద్-500035. Ph: 9248019460 / 8897161616, 040-24039012-16

PEOPLE CARE

స్టార్ హోంకేర్ సర్వీస్ 24 గం. పేషంట్లు పెద్ద వారిని వారి ఇంటి వద్దనే ఉండి 24 గం. డ్యూటి చేయడానికి కేర్ టేకర్/ ఆయాలు మగవారు/ ఆడవారు కావలెను. సంప్ర: 9100116067 & 9059016067.

OLD AGE HOME

HNK వడ్డేపల్లి నందు ఆధునిక వసతులతో గత పది సంవత్సరాల నుండి 50 మంది వృద్ధులకు, సేవలు అందిస్తూ నూతనంగా బ్లాకు అందుబాటులోకి తేవడం జరిగింది. దయచేసి సంప్ర॥ 9848444020, 9110551509.

రామకృష్ణ గ్రూపు (TG No.1) Hyd. వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 8247501163, 9160691122.

REAL ESTATE

క్లియర్ టైటిల్ ఉండి 1డాక్యుమెంట్ కిరికిరి ఉన్న ప్లాట్లు, ఇల్లు & వ్యవసాయ భూములు అమ్మబడును, కొనబడును. రాజరాజేశ్వరి కన్సల్టెన్సీ Cont: KUC X రోడ్, HNK ✆ 9959168453.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్ ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని, ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించండి. 93999 55545.

FLAT FOR SALE

FLAT FOR SALE
Flat No: 8, 1st Floor
Bank Towers,
BALASAMUDRAM
HANAMKONDA
Contact:
9908541888

For Sale 3 BHK, 1st Floor, 1800 Sq.Ft UDS 69 Sq.Yds Satyam Sivam Enclave, Nakkalagutta, Hanumakonda. ✆ 9700542929.

2 BHK & 3 BHK Flats for Sale. SRI Avenue, Behind J.S.M. Public School, Hunter Road, Hanamkonda. ✆ 9849455000.

Gangasani Surya Towers Revenue Colony, Subedari Luxury Flats for Sale, 2 & 3 BHK Flats, No GST, 75% Occupancy Done. ✆ 9848146448.

హన్మకొండ పోచమ్మకుంటలో ఫైన్ ఫంక్షన్ హాల్ దగ్గర 1104 Sq.Ft. ఈస్ట్‌ఫేసింగ్ అపార్ట్‌మెంట్ అమ్మబడును. సెల్: 9949186048.

HNK, కిషన్‌పురలోని సాయిశరణం అపార్ట్‌మెంట్ Ground Floor, Full Furnished Flat అమ్మకంకు గలదు. Call: 9849009634.

హన్మకొండ హంటర్‌రోడ్‌లోని టెంపుల్ ట్రీస్‌విల్లాస్ దగ్గర G+3 2100 Sft 3 BHK New బిల్డింగ్ ఫ్లోర్ వైజ్‌గా & మొత్తంగా అమ్మబడును. సంప్ర॥ 9346402588.

HOUSE FOR SALE

న్యూవిల్లా హన్మకొండ హంటర్ రోడ్ శ్రీరామ హిల్స్ లోని గేటెడ్ కమ్యూనిటీలో 150 చ॥గ॥లో నిర్మించిన 2767 Sft. @ 6,000/- per Sft. N/Fతో విల్లా అమ్మబడును. Ready to Occupy. అదాలత్ నుండి 5 ని॥లో Drive చేరవచ్చు. Cont: 8121577958.

2 BHK House for Sale (276 Yards), N/F, Temple Tree Villas Road, Suryodaya Hills Colony, Hunter Road, HNK. ✆ 8897115190.

HNK చైతన్యపురి కాలనీలో NIT దగ్గర 96 చ॥గ॥ N/F 30 Ft రోడ్‌కు 1 BHK ధర 70 లక్షలు ఇల్లు అమ్మకానికి కలదు. సంప్ర॥ 8897384903.

హన్మకొండ బాలసముద్రంలో వేద హాస్పిటల్ వెనుక సందులో నిర్మించిన 160Sq.Y, N/F, G+1గల ఇల్లు అమ్మబడును. ✆ 9959026638, 9949290260.

HNK, కొత్తూరు జెండా దగ్గర G+1, 140 గ॥లు (పొ॥ 42X వె॥ 30) నెలకు 25 వేలు కిరాయి వచ్చే ఇల్లు అమ్మబడును. Serious Buyers Only. Call: 9008546282.

Building for Sale Near Nirmala Mall JPN Road 300 Sq.Yards with 8500 Sft Commercial Building with all Amenities for Sale. Cont: 9849981847.

KU to REC 100 ఫీట్ రోడ్డు TNGO కాలనీ ఫేజ్ II Near వెంకటేశ్వర టెంపుల్ E/F 306 Yrds Duplex House & 3 రెంటెడ్ పోర్షన్స్ 4250 స్లాబ్ ఏరియా Cost 2.0 Cr. ✆ 9490853553.

భీమారం Centerకు 200 మీ॥ దూరంలో సంతోషిమాత గుడి దగ్గర, ఆనంద్ నగర్ కాలనీలో 256 Yds గల 2BHK Old House, West North Roads గలది అమ్మబడును. 9346783689.

రామవేంద్రనగర్ ఫేజ్- 2లో NGOs కాలనీ రోడ్, హన్మకొండ నందు 300 చదరపు గజములు విస్తీర్ణములో 1200 Sft లో నిర్మించిన ఇల్లు అమ్మబడును. Cont: 9618317676.

లాంచింగ్ ఆఫర్: రూ. 2.5 లక్షలకే 102 గ॥ Indp. గెస్ట్‌హౌస్ @ యాదగిరిగుట్ట, YTDA & RERA అప్రూవ్డ్ గేటెడ్, స్విమ్మింగ్ పూల్, బ్యాంక్ లోన్ సౌకర్యం. ✆ 9010884728.

LAND FOR SALE

12 Ac. Agri. Land Malkapur (V), Chilpur (M), Jangaon (Dist) 2 Side Rd. 2nd Bit from 100' Rd. 3 Bores with 3 Ph T/F. Red Soil, Clear Title Rs. 50L. P/Ac. Cont: Owner: 9440817603, 9440551106.

అరఎకరం భూమి (2420 గ॥) గేటెడ్ కమ్యూనిటీ మరియు మామిడి చెట్లతో జఠ్వర్ల తరువాత ఈస్ట్/ వెస్ట్/ సౌత్ 3 రోడ్ల ఫేసింగ్‌తో వెంటనే అమ్మకం. సంప్ర: 98663 11583.

వరంగల్ మున్సిపాలిటి పరిధిలో మొగిలిచర్ల గ్రా॥ నందు దారి కల్గిన పట్టాపాసు బుక్ ఉన్న 20 గుంటల భూమి అమ్మబడును. సంప్ర॥ 9948437034.

భూపాలపల్లి జిల్లా రేగొండ నుండి చిట్యాల వెళ్ళే రోడ్‌కు రేపాక గ్రామం నందు 2 ఎ॥ Main రోడ్ భూమి అమ్మబడును. ఇట్టి భూమి ఫంక్షన్‌హాల్ & పెట్రోల్ పంప్‌లకు అనుకూలం. # 9963980555.

హసన్‌పర్తి మండలం అర్వపల్లి గ్రామంలో 1 ఎ॥ 12 గుంటల Farm House కి అనుకూలమైన Clear Title గల వ్యవసాయ భూమి అమ్మబడును. # 9010213509, 7396097484.

HYD హైవే కరుణాపురం 1KM వంగాలపల్లి-రాంపూర్ రోడ్డుకు 1ఎ, 2ఎ, 20 గుంటలు మూడు E/F బిట్లు, ఇళ్ళ మధ్యలో ఉన్న భూమి అమ్మకం. సెల్: 9959730397, 8985159662.

మడికొండ to 12 kms ఎల్కతుర్తి దామెర గ్రామంలో మేన్‌రోడ్ నుండి 300 మీ॥ లోపు రోడ్ సౌకర్యం గల 6 ఎకరాల భూమి అమ్మబడును. బావి & బోర్ కలదు. ఎకరం 50 లక్షలు. Ph: 9133859922, 9515678212.

మహబూబాబాద్ జి॥, మరిపెడ మం॥, ధర్మారం గ్రా॥లో బ్లాక్ గ్రానేట్ ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ క్వారీ గల ఎ॥ 14.20 గుంటల భూమి అమ్మబడును. ✆ 9346503399, 9246203399.

LAND FOR SALE
3.38 ఎకరాలలో, 1710 గజాలు కమర్షియల్, మిగతాది అగ్రికల్చర్ భూమి అమ్మకానికి కలదు. మెయిన్‌రోడ్డును ఆనుకొని, ఎలక్ట్రికల్ సబ్‌డివిజన్ ఎదురుగా రఘునాథ్‌పల్లి, జనగాం డిస్ట్రిక్ట్. ఆసక్తి గలవారు 9014374299కు సంప్రదించగలరు.
Md. Yousuf 7867869274

PLOT FOR SALE

Salvapur near Komravelli Temple DTCP Approved Srigandham Plantations Plots Available. EMI Also. 9642223242.

KU Cross Roads, Sai Nagar Colony, Gopalpur Road, West Facing 145 Sq.Yards, Plot for Sale, LRS Clear, Water Connection and Room, 38K/ Sq.Yard. Ph: 9348989966.

Vijaypal Colony, Near Waddepalli, 550 Sq.Y, East Face, 50 F Road, LRS, Link, Best for Drs or NRIs. Contact No. 9849786688 and Business People.

Kuda Layout Plot for Sale in Peravali Lake view Hasanparthy near Yellapur Bridge Plot no. 219, East Face 267 Sq.Yards. 9030844590.

Rampur, Madikonda, Pre-Launch Offer, Gated Community Plots 6900/- Sq.Yd. Nr. SEZ, Close to Hyderabad Highway. Cont: 8309499685.

300 Sq.Yd North Facing Open Plot with Compound Wall is for Sale at backside of Lakshmi Township, Desaipet, WGL, 20K Per Syd. Cont Owner 8333010737.

150, 150 Square Yards 2 Plots for Sale with House Permission, Beside SBI, Kareemabad. Contact: 9866962965.

కుడా లే అవుట్ ప్లాట్లు అమ్మబడును, కొనబడును. మడికొండ ఈనాడు దగ్గర 10 ప్లాట్లు అమ్మబడును. మడికొండ చౌరస్తా దగ్గర షటర్ల కోసం ప్లాట్లు అమ్మబడును. M.రమేష్ మడికొండ ✆ 9849212440.

భీమారం to చింతగట్టు Main Road Facing 333 గజాల ప్లాట్ అమ్మబడును. వివరాలకు సంప్రదించండి: సెల్: 9700721870.

PLOT FOR SALE
ఈశాన్యం పెరిగిన Plot at Madipally Village
✓12 kms & 20 minute Drive from KUC X Road
✓6 kms from Outer Ring Road
✓3 kms from KUDA MAA City, Many Housing Ventures & Proposed 300 feet RRR
✓BT / CC Roads upto Plot
2000 Sq Yards
(5,000/- per sq.yd.)
Owner
✆ 9111 48 9999

HNK- KNR మేన్‌రోడ్ హసన్‌పర్తి మండల్ ఆఫీస్ ఎదురుగా కమర్షియల్ ప్లాట్ 800 చ॥గ॥ హాస్పిటల్స్, కాంప్లెక్స్‌లకు అనుకూలం. సంప్ర॥ 9573475936.

మడికొండ చౌరస్తా దగ్గర నివాస గృహముల మధ్య 275 చ॥ గ॥ Full LRS కలిగిన East Face Plot 32X75 అమ్మకమునకు గలదు. Contact: 8247304448.

HNK, రాంపూర్, VMR పాలిటెక్నిక్ కాలేజి దగ్గర 800 గ॥లు (వె॥ 70X పొ॥ 113) ఒకటిగా గాని లేక 400 గ॥లు, 400 గ॥లు విడివిడిగా అమ్మబడును. Serious Buyers Only Call: 9008546282.

HNK KITS అంబాలరోడ్ ముచ్చర్ల రోడ్ New Hywayకు 100 మీ॥ సమీపంలో 166 & 333 & 466 గజాల ప్లాట్లు అమ్మకానికి కలదు. Ph.No: 9553255936.

KUDA Layout Plot TNGOs Colony, Kazipet for Sale East Face ఇండ్ల మధ్య 22.5'X60' 150 Sq.Y, Rs: 19,000/- Sq.Y, Negotiable. ✆ 9849110958.

లాంచింగ్ ఆఫర్: రూ. 25 లక్షలకే 102 గజాల ఇండిపెండెంట్ గెస్ట్ హౌస్ @ యాదగిరిగుట్ట. YTDA & RERA అప్రూవ్డ్. గేటెడ్, స్విమ్మింగ్ పూల్, బ్యాంక్ లోన్ సౌకర్యం. Ph: 7730884948.

తొర్రూరు రామకృష్ణ టాకీస్ దగ్గర గంగోత్రి వాటర్ ప్లాంట్ ప్రక్కన తూర్పు మరియు దక్షిణము రోడ్డు గల 218 గ॥ల ప్లాటు అమ్మబడును. సంప్ర: 8341368328, 9059973792.

ములుగురోడ్డుకు దగ్గరలో ఆరెపల్లి NSR & ప్రతిమా హాస్పిటల్ పరిసర ప్రాంతంలలో & 30 KM లలోపు గల ప్లాట్లు మరియు భూములు కొనబడును మరియు అమ్మబడును. సంప్ర॥ 9281131001.

హైదరాబాదులో బాటసింగారం, మౌంట్ ఒపేరా, శ్రీమిత్ర, సుచిరిండియా, జనచైతన్య, కోహెడ, తొర్రూర్, పోచంపల్లి, మల్కాపూర్, పీర్లగూడెంలో ప్లాట్లు కొనబడును. ఫోన్: 9848797945, 9393523941.

కుడా ఎన్‌క్లేవ్‌లో సెయింట్ పీటర్స్ స్కూల్ వెనకాల ఈస్ట్ ఫేస్ గల 40X60=267 Yards, ప్లాట్ అమ్మబడును. 9440146780, 9492644344.

900 Sq.Yrds Residential Plot Behind DEO's Office, Subedari, HNK. 2) 300 Sq.Yrds Vacant Commercial Plot & 375 Sq.Yrds Commercial Plot with 2 Shutters Facing 100' KUC-REC Rd. 3) 900 Sq.Yrds Commercial Facing 100' Rd Kzpt-Ursugutta. All r Owners Properties. Cont: 9866460833.

దేవన్నపేట ORR Tollgate to Karimnagar Road కి దగ్గరలో LRS Applied 200 Sq.Yard N/F, 237 Sq.Yard W/F Plots అమ్మకంకి కలవు. మా అవసరం దృష్ట్యా మార్కెట్ రేటికి కాస్త తగ్గించి ఇవ్వగలము. సంప్ర॥ 9000569944, 9989203810.

అయ్యప్ప టెంపుల్ ములుగురోడ్ ఆకృతి ఎన్‌క్లేవ్ 110 గజ॥ ఓపెన్ ప్లాట్ East Face D.P. Layout కలదు. Cell: 9182957296, 9704188242.

HNK, PGR గార్డెన్స్ 100 Ft రోడ్డు న్యూడాక్టర్స్ కాలనీ, న్యూరిజిస్టార్ ఆఫీస్ ప్రక్కగల్లీలో 300 Sq.Yrds North Face ప్లాట్ అమ్మబడును. 9849151957.

పలివెల్పుల TNGOs KUDA లేఅవుట్ ప్లాట్ 300 చ.గ. (45X60) తూర్పు ఫేసింగ్ 33' రోడ్ ప్లాట్ అమ్మబడును. ORR దగ్గర (No Brokers). 9581290850.

హన్మకొండ- గోపాల్‌పూర్- కొమటిపల్లిలో E/F LRSతో ఉన్న 20X50, 111 Sq.Yds Plot అమ్మకానికి కలదు. Contact: 9346461174.

Ring Road Elkurthy జంక్షన్ ప్రక్కన 140 Sq.Yds, N/E ఫేసింగ్ కలిగిన Layout Approved Plot అమ్మబడును. Note: ఈ ప్లాట్‌కి దగ్గరలో Villas Construction అవుచున్నవి. 9985349526, 9250219250.

HYD Highway ఫేసింగ్ చిన్నపెండ్యాల LP Resort ప్రక్కన West 200' Road, North 50' Road (103'X160') 1831 Sq.Yds Plot అమ్మబడును. 9985349526, 9250219250.

మడికొండ Opp: Canara Bank శ్రీసాయి ఆర్చిడ్ కాలనీ ప్రక్కన (160, 180, 200) Sq.Yds N, E, West ఫేసింగ్ కలిగిన Layout Approved Plots అమ్మబడును. 9985349526, 9250219250.

సూర్యాపేట హైవే- జనగామ కలెక్టర్ ఆఫీస్ దగ్గర 200 చ.గ. నార్త్ ఫేస్ కమర్షియల్ ప్లాట్ అమ్మకానికి కలదు. ✆ 9966280762.

శరవేగంగా అభివృద్ధి చెందుతున్నవరంగల్ హైవే బిబి నగర్ టౌన్, AIMS అతి సమీపంలో, HMDA & RERA అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్లు కలవు. గే॥ క॥ ఆల్ డె॥ స్పాట్ రిజి॥. బ్యాంక్ లోన్, ఫ్రీ సైట్ విజిట్. Ph: 9989032598.

HNK, Prakashreddypet, Amity Villas వెనుక West Face మరియు LRS Proceeding తో 114 yards మరియు 130 yards అమ్మబడును. Cell: 9866328206.

కోమల్ల టోల్‌గేట్ దగ్గరలో Wgl to Hyd NH-163కి 2వ బిట్, జనగాం, ఆలేరులలో DTCP వెంచర్లలో అతి తక్కువ ధరకే ప్లాట్లు అమ్మబడును. స్పాట్ రిజిస్ట్రేషన్ సంప్రదించండి: 9493864934.

COMMERCIAL SPACE FOR SALE

Commercial ప్లాట్ సేల్ 392 చ॥గ॥ 82 పొడవు X 43 రోడ్ సైడ్, సెంట్రల్ బ్యాంక్ ప్రక్కన బాలసముద్రం Opp: పార్క్ Bank సైడ్ పార్క్. నో బ్రోకర్స్. సంప్ర॥ 9866455449, 9849071388.

Commercial ప్లాట్ సేల్ 392 చ॥గ॥ 82 పొడవు X 43 రోడ్ సైడ్, సెంట్రల్ బ్యాంక్ ప్రక్కన బాలసముద్రం Opp: పార్క్ Bank సైడ్ పార్క్. నో బ్రోకర్స్. సంప్ర॥ 9866455449, 9849071388.

SHOP FOR SALE

Shop for Sale Urgent, Shop No:4, Sai Pooja Complex, Beside: Reddy Chicken Center, Kishanpura, Naimnagar. ✆ 9701540500.

LEASE/ RENT

LEASE/RENT
హంటర్ రోడ్ Open Land - 4000 Sq. Yards. LEASE/RENT ఇవ్వబడును
Cont: 8328154585

హన్మకొండ బాలసముద్రం మేన్‌రోడ్ న్యూబస్టాండ్ దగ్గర సెల్లార్ 4 ఫ్లోర్స్ 26000 Sft బిల్డింగ్ హాస్పిటల్/ కార్పొరేట్ బిజినెస్‌లకు కిరాయికి కలదు. సెల్: 9908829988.

PROPERTY FOR SALE

Property For Sale, 355 sq.yards, East Face, 40ft width x 80ft Length, 1st Bank Colony, Kothawada, Wgl. Cell: 8247878563/ 9347348804.

TO LET

To-Let 2 BHK (1st Floor) Prashanth Nagar Colony, Road No-4, Contact: 9912345280.

Tolet 2 BHK Flat for Rent, Opposite to NIT College. Contact Number: 9381652635.

Advocates Colony R.No: 3లో S/B/R కిరాయికి ఇవ్వబడును. లిఫ్ట్ సౌకర్యము కలదు. కార్ పార్కింగ్ లేదు. సెల్: 9014264844.

Near Subedari Post Office 3 BHK Flat with Parking, Lift, Generator, Solar, Water & All Other Facilities is Available for Family. ✆ 9949458999.

Wgl., కరీమాబాద్ బొమ్మలగుడి దగ్గర మెయిన్ రోడ్ గ్రౌండ్ ఫ్లోర్ డీలక్స్ రూమ్స్ 2 BHK కిరాయికి ఇవ్వబడును. సంప్ర: 9848696291.

COMMERCIAL

Rent/Lease Commercial Space For Hospital 1800 S.Ft., Ground Floor at Kakaji Colony, Near Chowrastha, Hanamkonda. Cell: 99122 25555.

Commercial Space for Rent 2250 Sft Fully Furnished Office Space Available for Rent NGOs Colony, Main Road, Near Sumangali Function Hall, HNK. ✆ 9502299500, 9849155229.

వరంగల్ ములుగు రోడ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ మెయిన్ రోడ్ నుండి 2nd Bit సౌత్ ఈస్ట్ కార్నర్ కమర్షియల్ RCC బిల్డింగ్ 6000 Sft కిరాయికి ఇవ్వబడును. సంప్ర॥ 9849058037.

Godown for Rent 6500 Sft & 12,800 Sft (Godown/ Ware House) for Rent at IDA Madikonda on WGL to HYD Highway. Contact: 9949820464.

వరంగల్ హంటర్ రోడ్ కోలంబో మెడికల్ కాలేజి ఎదురుగా మెయిన్ రోడ్‌పై షోరూంకు అనుకూలంగా 10,000 Sft కమర్షియల్ స్పేస్ రెంట్‌కు కలదు. ✆ 9652428987.

SECOND SALE

మంచి రన్నింగ్ కండీషన్‌లో కంప్యూటర్లు (30) (Acer Duel Core-9,000/-), New 15-10th (30,500/-), ప్రింటర్లు- EPSON M100 (6,000) అమ్మబడును. సంప్ర॥ 9948441733, 9666337683.

JOBS

Walk-in for MNC Jobs. Sal: 2 to 4 Lakhs, CTC, Qln: Diploma/ Graduate. Call/ Whatsapp@ 9347992742/ 9989235325. www.ehubinnovations.com

Wanted Civil Engineer's Male Only + Marketing Executives for Sai Manikanta Reddy, Mix Concrete Diploma/ B.Tech Civil with 2-4Yrs Experience. Drop your Resume on Whatsapp No's: 7670956668, 7330871166, 8555890439, 9849277408.

Leading Electronic Security Solution Provider Looking for CCTV, Security & Fire Alarm Technicians at Various Locations in Telangana/ Andhra Pradesh Dip/ITI in electrical & electronics with 2/3 years experience Walk in Interview: Digitals India Security Products Pvt Ltd Office No.1, Akbar Road, 1st Floor, Diamond Point, Secunderabad 500009. Mob: 9355830972 Email: di.hyderabad@digitialsindia.com

KFC Hiring part / Full Time Jobs in Hyderabad (Manikonda, Kapil Towers) SSC Pass 18yrs above Male / Female Sal : 15000/- with Accommodation Cont: 8688442326, 8885949720.

Wanted Team/ Individual of Sales Persons in Rajyog Paints with Min. 3 Yrs Exp. in Paint Industry. Areas: MNCL, ADBD, PDPL, NRM, MHBD, KMNR, TNG, RR Dist VKB, MBNR & Hyd. Emil: rupesh@rajyog-paints.com, 9100112517.

డిజిటల్ ప్రింటర్స్ నందు ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగం ఇవ్వబడును. హైదరాబాద్‌లో Min. Comp. నాలెడ్జ్ ఉండవలెను. పురుషులు మాత్రమే సంప్రదించండి. ✆ 9989374446.

హసీల అసోసియేట్ హన్మకొండ, జనగామలలో పనిచేయుటకు Good Looking Telecaller(F), Marketing Executive (M) కావలెను. సంప్ర॥ NIT దగ్గర HNK, సూర్యపేటరోడ్, జనగామ. # 7207946159.

లేబర్స్ & బాయ్స్ కావలెను. రోజుకి 700 రూపాయల చొప్పున ఇవ్వబడును. @ హైదరాబాద్ ★ ఉచిత వసతి ఇవ్వబడును. ✆ 8985612927/ 8688965665.

లగ్జరీ ఎంటర్‌ప్రైజెస్ ఫర్నీచర్ షాపులో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్, సేల్స్ బాయ్స్, సేల్స్ మార్కెటింగ్ హెల్పర్స్ కావలెను. 0870-2454889, 9347881523.

ఆత్మకూర్ మండలం గుడెపాడు నర్సరీ ప్రక్కన GK Mess (మన వూరి వంటలు)లో పనిచేయుటకు అనుభవం గల వంట మనుషులు (భార్యభర్తలకు ప్రాముఖ్యత) వెంటనే కావలెను. (అన్ని రకాల వంటలు టిఫిన్‌తో). cell: 9989149799.

హన్మకొండ, కిషన్‌పురలోని జిరాక్స్ షాప్ నందు పనిచేయుటకు అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్ & జిరాక్స్ ఆపరేటర్ పురుషులు/ స్త్రీలు కావలెను. పార్ట్/ ఫుల్ టైం. Cont: 9032178357.

Wgl శ్రీనాథ్ మెడికల్ ఏజెన్సీలో పనిచేయుటకు బుకింగ్ & కలెక్షన్ బాయ్స్ అనుభవం గలవారు కావలెను, జీతం: 20,000/- Walk for Interview. Cell: 9177619462.

హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో బ్రాహ్మణ స్త్రీలు మాత్రమే బ్రాహ్మణ కుటుంబంనందు అక్కడే ఉండి వంటకు స్త్రీలు (ఇద్దరు) మరియు కేర్‌టేకర్ కావలెను. Ph: 9866252220.

త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను/ పేషెంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం 18k. ✆ 91609 00024, 96404 00073.

దుర్గ శ్రీనివాస హోంకేర్ సర్వీస్ TS & AP. మంచానున్న వృద్ధులు, పేషెంట్లను, బేబీకేర్ ఇంటి/వంట పనులు చేయుటకు స్త్రీ/పు కావలెను. భోజనం+ వసతి ఫ్రీ. ✆ 9032356177, 9492623246.

కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీ/పు॥ ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీః 15-40 వేలు. ఫ్రీ రూమ్ + భో॥ Hyd. 9182260297.

నర్సంపేట పురుషుల పొదుపు సమితిలో పనిచేయుటకు (Accountant) కావలెను. విద్యార్హత డిగ్రీ, ఆకర్షణీయమైన వేతనం ఇవ్వబడును. ✆ 8686863865.

HNK కాకాజీ కాలనీలో గల న్యూరో హాస్పిటల్‌లో పనిచేయుటకు ఫార్మాసిస్ట్ (M/F), ల్యాబ్ టెక్నీషియన్ (M/F), రిసెప్షనిస్ట్ మరియు PRO కావలెను, ఆకర్షణీయమైన జీతం. సంప్ర॥ 9989985777.

MARKETING/ SALES

Sales Executive Required Urgently for reputed Furniture company HNK. Salry 15K+ incentiv. Ph: 8885416721, 8500041417.

మార్కెటింగ్ పర్సన్స్ కావలెను. P/F టైం, జీ/కమీషన్: నెలకు 1 లక్ష రూ॥ వరకు సంపాదన. రియల్ ఎస్టేట్ కంపెనీ Hyd. కోకాపేట్, మోకిలా, శంకర్‌పల్లిలో విల్లాస్, ప్లాట్స్ సేల్స్/ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. కమీషన్+ 2 వీలర్+ రూం+ భో॥+ డ్రెస్ ఫ్రీ. అనుభవం లేకున్నా. ✆ 7416396781.

HUMAN RESOURCES

Jobs & Training: జీతం: 10,000/- మ॥ లంచ్, డ్యూటీ- 6 గం.లు మీకు నచ్చిన సంస్థలలో 'ఇష్టముతో పనిచేయుటకు "స్కిల్స్ గలవారు" కావలెను. ఆసక్తి గలవారు మీ బయోడేటా పంపండి. brg.hrteam@gmail.com, వాట్సప్: 9393113929.

TOURS AND TRAVELS

దక్షిణ భారత యాత్రః 14-10-24 రామేశ్వరం, శబరిమల, కన్యాకుమారి 40 యా. 13 రో. 3-11-24. 6 జ్యోతిర్లింగాలు, పంచద్వారకలు, గుజరాత్, రాజస్థాన్ 51 యా. 14 రో. బ+భో+వ. ✆ 9397617094.

రేబిస్ నివారణపై అవగాహన అవసరం



ర్యాలీలో అదనపు పాలనాధికారి సంధ్యారాణి, డా.బాలాజీ తదితరులు

రంగశాయిపేట, న్యూస్‌టుడే: రేబిస్ వ్యాధి నివారణపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అదనపు పాలనాధికారి సంధ్యారాణి సూచించారు. నాయుడు పెట్రోల్ పంపు కూడలిలోని రాష్ట్ర సంక్షేమ గురుకుల బాలికల డిగ్రీ కళాశాలలో ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా పశువైద్య సంవర్ధకశాఖ, జంతు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం పోలీసులు, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.

రంగశాయిపేట: 'ప్రపంచ రేబిస్ దినోత్సవం' సందర్భంగా శనివారం రంగశాయిపేట పశు వైద్యశాలలో ఉచిత రోగ నిరోధక టీకాల శిబిరం నిర్వహించారు. వరంగల్ పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ డా.బాలక్రిష్ణ శిబిరాన్ని ప్రారంభించారు. జంతు ప్రేమికులు తమ శునకాలతో తరలివచ్చారు. పశువైద్య అధికారి డా.రూప్నీ, నాయకులు దామెరకొండ కర్ణాకర్, కిరణ్, మధు, కమలాకర్, సునీల్, కిరణ్ పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించి..



వృద్ధుడి సమస్య తెలుసుకుంటున్న పాలనాధికారి డా.సత్యశారద

వరంగల్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రత్యేక ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా పాలనాధికారి డా.సత్యశారద ఆదేశించారు. జిల్లాలోని దివ్యాంగులు, వయోవృద్ధుల కోసం శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజావాణిలో మొత్తం 13 అర్జీలను పాలనాధికారి స్వీకరించారు. ప్రభుత్వ నిర్దేశిత పనులు, లోక్ అదాలత్, జిల్లాస్థాయి యువజనోత్సవాల తదితర కార్యక్రమాల నేపథ్యంలో జిల్లా పాలనాధికారి నిర్దేశిత సమయంలో ప్రత్యేక ప్రజావాణికి హాజరు కాకపోవడంతో.. కొందరు బాధితులు పాలనాధికారి లేదని వెనుతిరిగి వెళ్లిపోయారు. దీంతో ప్రత్యేక ప్రజావాణికి శనివారం వచ్చిన అర్జీల సంఖ్య తగ్గినట్లు తెలుస్తోంది.

మేం కట్టిన ఇంట్లో మాకే చోటులేదు

- ఆడెపు భిక్షపతి, రాణి దంపతులు



వరంగల్ కొత్తవాడలో నివసిస్తున్నాం.. పైసా పైసా కూడబెట్టి.. రెండు ఇళ్లు నిర్మించాం. ఓ ఇంటిని కుమారుడి పేరుపై.. రిజిస్ట్రేషన్ చేయగా.. మరో ఇంటిలో మేం నివసిస్తున్నాం. ఈక్రమంలో నా కుమారుడు మాకు తెలియకుండా మేమున్నటువంటి ఇంటిని తన పిల్లల పేరుపై రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. మమ్మల్ని ఇంటి నుంచి బయటికి పంపించేసి.. ఆర్డీవోకు ఫిర్యాదు చేయగా.. కుమారుడిని ఇంటి నుంచి పంపించాలని ఆదేశాలు జారీ చేశారు. ఆర్డీవోకు తనను ఇంటి నుంచి బయటికి పంపించే హక్కు లేదని నా కుమారుడు కోర్టు నుంచి స్టే తెచ్చుకున్నాడు. మేం కట్టిన ఇళ్లలో మాకే నిలువ నీడ లేకుండా చేస్తున్నాడని కలెక్టర్‌కు విన్నవించారు.

అంత్యోదయ కార్డు మంజూరు చేయరూ..!

- దేవర రాజు, బొల్లికుంట, ఖిలావరంగల్



పోలియో వల్ల చిన్ననాటి నుంచే రెండు కర్రల సాయం లేకుండా నడవలేను. డిగ్రీ వరకు చదువుకున్నా.. ఉపాధి లేకపోవడంతో.. రేషన్‌కార్డుపై వచ్చే బియ్యంతోనే కుటుంబాన్ని పోషించుకుంటున్నాను. దివ్యాంగులకు మంజూరు చేసే అంత్యోదయ కార్డు ఉంటే 30 కిలోల వరకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తారు. అంత్యోదయ కార్డు కోసం మూడేళ్లుగా కలెక్టరేట్ చుట్టూ తిరుగుతున్నాను.

మేమున్నాం.. మీకు తోడుగా

99635 59929, 98484 09191, 99896 42307, 97053 46535 (10 AM TO 1 PM)

శివనగర్, న్యూస్‌టుడే: 36వ డివిజన్ పుప్పాలగుట్టలోని ఆబ్కారీ కార్యాలయం పక్కన నూతనంగా నిర్మిస్తున్న మురుగు కాలువలు మూసేయడం వల్ల వర్షం నీరంతా నిలిచి దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. - ఎల్.శ్రీనివాస్, స్థానికుడు

సమాధానం: రెండురోజుల్లో శుభ్రం చేయిస్తాం. - భాస్కర్, శానిటరీ సూపర్‌వైజర్

శివనగర్: 32వ డివిజన్ ఎస్ఆర్ఆర్‌తోటలో ఇంటి నెంబరు 16-2-10/1 పక్కనున్న విద్యుత్తు స్తంభంపై ఉన్న వీధిదీపం వెలగడం లేదు. - నాగరాజు, ఎస్ఆర్ఆర్‌తోట

సమాధానం: రెండురోజుల్లో మరమ్మతులు చేయిస్తాం. - నరేష్, ఏఈ, ఎలక్ట్రికల్స్

భగత్‌సింగ్‌కు నివాళి



వరంగల్ తపాలా కార్యాలయం జంక్షన్‌లో..



నర్సంపేటలో.. బీసీ సంఘం నాయకులు



శివనగర్‌లోని సీపీఐ జిల్లా కార్యాలయంలో..

జిల్లాలోని వివిధ సంఘాల ఆధ్వర్యంలో శనివారం భగత్‌సింగ్ జయంతి నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ.. యువత భగత్‌సింగ్ స్ఫూర్తితో హక్కుల సాధనకు ఉద్యమించాలని సూచించారు. కిసాన్ మోర్చా నాయకులు వరంగల్ తపాలా కార్యాలయం జంక్షన్ వద్ద కార్పొరేట్ శక్తుల వ్యతిరేక దినం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నెక్కొండ మండలంలోని చిన్న కొర్పోలు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. శివనగర్‌లోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పార్థసారథి, ల్యాదళ్లశరత్ భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 32వ డివిజన్ ఎస్ఆర్ఆర్‌తోటలో స్థానిక భగత్‌సింగ్ విగ్రహానికి 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లంపద్మ పూలమాలేసి నివాళులర్పించారు.

– న్యూస్‌టుడే, జిల్లా యంత్రాంగం

తండ్రి మందలించాడని యువకుడి ఆత్మహత్య



మణికంఠస్వామి (పాతచిత్రం)

రాయపర్తి, న్యూస్‌టుడే: తండ్రి మందలించాడని పురుగు మందు తాగి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో జరిగింది. ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పెర్కవేడు గ్రామానికి చెందిన ధర్మారపు ఉపేంద్ర-యాకయ్య దంపతులకు ఓ కుమార్తె, కుమారుడు మణికంఠస్వామి(20) ఉన్నారు. మణికంఠ ఇంటర్‌లోనే చదువు ఆపేశాడు. స్నేహితులతో తిరుగుతూ చెడు వ్యసనాలకు అలవాటు పడగా.. తండ్రి పలుమార్లు మందలించాడు. శుక్రవారం రాత్రి వరుసకు అన్న అయ్యే వ్యక్తిని ఇంటి వద్ద వదిలిపెట్టేందుకు ద్విచక్ర వాహనంపై మేచరాజుపల్లి గ్రామానికి వెళ్లి ఆలస్యంగా రావడంతో తండ్రి మరోసారి కోప్పడ్డాడు. దీంతో మనస్తాపం చెంది ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన మణికంఠస్వామి గ్రామ శివారులో గడ్డిమందు తాగాడు. అపస్మారక స్థితికి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఒక్కగానొక్క కుమారుడు అర్ధాంతరంగా చనిపోవడంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు వేయాలని నిరసన

ఖిలావరంగల్, న్యూస్‌టుడే: ఖిలావరంగల్ తూర్పు కోటకు వెళ్లే ప్రధాన రోడ్డును తక్షణమే పునర్నిర్మించి బాటసారుల ఇబ్బందులను తొలగించాలని ఎంసీపీఐ(యూ) జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, కార్యదర్శి సుంచు జగదీశ్వర్ కోరారు. ఖిలావరంగల్ మైదానం నుంచి హనుమాన్ దేవాలయం వరకు కంకర పోసి వదిలేసిన రోడ్డును పూర్తి చేయాలని శనివారం నగర కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. సభ్యులు నాగేష్, మల్లికార్జున్, రవి, ఐలయ్య, నర్సయ్య, రంజిత్‌కుమార్ తదితరులున్నారు.

అటవీ అధికారులకు పరామర్శ

మట్టెవాడ, న్యూస్‌టుడే: అడవులను రక్షిస్తున్న మాకు రక్షణ లేకుండా పోయిందని తెలంగాణ జూనియర్ ఫారెస్టు యూనియన్ అధ్యక్షుడు నాగేంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అటవీ అధికారులను పరామర్శించారు. నాయకులు సాంబ్‌నాయక్, ప్రశాంత్, శ్రీనివాస్‌రెడ్డి, సుకన్య, కోటేశ్వరరావు, నరేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలు అవసరం

వర్ధన్నపేట, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రీడల్లో రాణించడం వల్ల చదువులపై శ్రద్ధ, క్రమశిక్షణ పెరుగుతుందని జిల్లా విద్యాశాఖ డీసీఈబీ కార్యదర్శి కృష్ణమూర్తి, ఎంఈవో శ్రీధర్ అన్నారు. వర్ధన్నపేట జోనల్‌స్థాయి ఎస్‌జీఎఫ్ఐ(స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) క్రీడా పోటీలను శనివారం క్ట్యాల ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. అండర్ 14, 17 విభాగంలో బాల బాలికలకు ఖోఖో, వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించారు. సుమారు 32 పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటారు.

మామునూరు: మామునూరు జడ్పీహెచ్ఎస్‌లో ఖిలావరంగల్, వరంగల్ మండలాల పోటీలను శనివారం 43వ డివిజన్ కార్పొరేటర్ ఈదురు అరుణ ప్రారంభించారు. బెటాలియన్ డీఎస్పీ వీరన్న, మామునూరు సీఐ రవికుమార్, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయుడు రాజు, విశ్రాంత పీఈటీ జలగం చలపతిరావు పాల్గొన్నారు.

పాఠశాలకు చేయూత

రంగశాయిపేట, న్యూస్‌టుడే: శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి మండల పరుశరాములు 'మై స్కూల్ మై సపోర్ట్' అంటూ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. తాము చదువుకున్న పాఠశాలకు సాయం చేసేందుకు ప్రేరణ కల్గించేలా పూర్వ విద్యార్థులతో ఒక బృందం ఏర్పాటు చేశారు. శనివారం తనవంతుగా యోగా దుప్పటి, విద్యార్థులకు రాత పుస్తకాలు బహూకరించారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు ఉపేందర్, సీనియర్ జర్నలిస్టు శెంకేసి శంకర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బతుకమ్మ, దసరా ఉత్సవాల గోడప్రతుల ఆవిష్కరణ

కరీమాబాద్, న్యూస్‌టుడే: ఉర్సు రంగలీలా మైదానంలో నిర్వహించే సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాల గోడప్రతులను శనివారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు ఆవిష్కరించినట్లు దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నాగపూరి సంజయ్‌బాబు తెలిపారు. దసరా ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి మేడిది మధు, కోశాధికారి మండ వెంకన్నగౌడ్, సహాయ కోశాధికారి వెలిదె శివమూర్తి, ట్రస్టు ఛైర్మన్ కోటేశ్వర్, ఉపాధ్యక్షుడు గోనే రాంప్రసాద్, రంజిత్ గౌడ్, సందీప్, బజ్జూరి వాసు, నాగపూరి అశోక్ తదితరులున్నారు.

108 అంబులెన్స్ పనితీరుపై ఆరా

ఎంజీఎం ఆసుపత్రి, న్యూస్‌టుడే: నగరంలో అత్యవసర సేవలను అందిస్తున్న 108 అంబులెన్స్ సేవలు, పైలట్, ఈఎంటీల పనితీరుపై శనివారం 108 ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్ తనిఖీ చేశారు. వరంగల్ నాయకుడు పంపు పరిధిలో ఉన్న 108 అంబులెన్స్‌ను తనిఖీ చేసి పైలట్, ఈఎంటీకి సూచనలు చేశారు. వరంగల్ ఉర్సు, కరీమాబాద్, ఐనవోలు, రైల్వేస్టేషన్ సిబ్బంది ఉన్నారు.

భద్రకాళి సన్నిధిలో కమలానంద భారతి స్వామి



రంగంపేట, న్యూస్‌టుడే: భద్రకాళి అమ్మవారిని భువనేశ్వరి పీఠాధిపతులు శ్రీకమలానంద భారతి స్వామి శనివారం సాయంత్రం దర్శించుకున్నారు. దేవస్థానం పర్యవేక్షకులు విజయ్‌కుమార్, అర్చకులు తాతాభట్ల నర్సింహశర్మ, సురేష్‌శర్మ ఆధ్వర్యంలో స్వామిజీకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత శ్రీకమలానంద భారతి స్వామి మహా మండపంలో భక్తులనుద్దేశించి అనుగ్రహణ భాషణం చేశారు. విశ్వహిందూ పరిషత్(వీహెచ్‌పీ) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్‌రావు, వరంగల్ విభాగ్ సహ ప్రముఖ్ శ్రీరామ్ ఉదయ్‌కుమార్, నగర అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, భజరంగ్ దళ్ సంయోజక్ ఆదిత్యసాయి, ప్రదీప్, ధర్మజాగరణ ప్రముఖ్ సాయిరాం శర్మ, విశ్వవిద్యాలయ ప్రఖండ అధ్యక్షులు ఓంకుమార్ తదితరులున్నారు.

మహిళా హక్కుల పరిరక్షణకు పోరాటాలే శరణ్యం



సమావేశంలో మాట్లాడుతున్న రాగసుధ

గిర్మాజీపేట, న్యూస్‌టుడే: మహిళలను పట్టిపీడుస్తున్న సమస్యల పరిష్కారానికి, హక్కుల పరిరక్షణకు పోరాటాలే శరణ్యమని.. ఆ దిశగా క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేపట్టాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (ఏఐఎఫ్ డీడబ్ల్యూ) రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగల రాగసుధ పిలుపునిచ్చారు. స్థానిక ఓంకార్ భవన్‌లో శనివారం జరిగిన సమాఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. అన్నిరంగాల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. కనకం సంధ్య, సావిత్రి, వనిత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్ల అందజేత

కొత్తవాడ, న్యూస్‌టుడే: కొత్తవాడలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన అయిదుగురు విద్యార్థులకు రూ.55 వేల విలువైన సైకిళ్లను శనివారం అందించారు. మట్టెవాడ సీఐ గోపీరెడ్డి సూచన మేరకు హనుమకొండకు ఎందిన 'ఏజే పెడల్స్' యజమానులు అవినాష్, జయంత్ సైకిళ్లను బహూకరించారు. అనంతరం సీఐ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రధానోపాధ్యాయురాలు నాగమణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైలు కిందపడి ఒకరి బలవన్మరణం

గిర్మాజీపేట, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలతో రైలు కిందపడి ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన వరంగల్ రైల్వేస్టేషన్ పరిధిలో జరిగింది. జీఆర్పీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రామన్నపేటకు చెందిన వీరమల్లు రవికుమార్(44) రోజువారీ కూలిపనులు చేస్తూ.. కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. తన భార్య రాధికతో కుటుంబపరమైన గొడవల కారణంగా.. నెలరోజులుగా వేరుగా ఉంటున్నారు. ఈక్రమంలో తీవ్ర మనస్తాపం చెందిన రవికుమార్ శుక్రవారం రాత్రి 8గంటలకు ఇంట్లో నుంచి బయటికి వెళ్లారు. అదేరోజు రాత్రి 10.30 గంటలకు కాజీపేట- వరంగల్ రైల్వేస్టేషన్ల మధ్య పాత రైల్వేగేట్ వద్ద రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. అతడికి కుమారుడు విజ్ఞాన్(15), కుమార్తె వినూత్న(13) ఉన్నారు. శవపరీక్ష అనంతరం మృతదేహాన్ని భార్య రాధికకు అప్పగించారు.

అనారోగ్యంతో కార్మికుడు..


కార్పొరేషన్, మండికొండ: అనారోగ్యం కారణంగా జీవితంపై విరక్తి చెంది మున్సిపాలిటీ కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కాజీపేట మండలం భట్టుపల్లి హవేళి కొత్తపల్లిలో శనివారం చోటు చేసుకుంది. మడికొండ ఎస్సై రాజబాబు కథనం ప్రకారం.. కొత్తపల్లికి చెందిన నాగపూరి కుమారస్వామి (57) కొద్ది నెలలుగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. ఆసుపత్రికి వెళ్లి మందులు వాడిన నయం కాకపోవడంతో తన పాత ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతనికి భార్య, పిల్లలు ఉన్నారు. కుమారుడు అనిల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

బాలుడిని అపహరించారంటూ ఫిర్యాదు

కాజీపేట టౌన్, న్యూస్‌టుడే: తమ ఐదేళ్ల కుమారుడిని ఎవరో అపహరించుకపోయారని దంపతులు విలపిస్తున్న సంఘటన శనివారం కాజీపేటలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితులు, పోలీసుల కథనం ప్రకారం.. వరంగల్ రంగసాయిపేటకు చెందిన ఎస్‌కే.మసూద్, కౌసర్ దంపతులు తమ ఇద్దరు కుమారులను తీసుకుని శుక్రవారం సాయంత్రం జనగాం వెళ్లేందుకు కాజీపేటకు వచ్చారు. వారి మధ్య చిన్న విషయమై గొడవ జరగడంతో కౌసర్ చిన్న కుమారుడు ఇర్ఫాన్(3)ను తీసుకుని ముందుకు వెళ్లింది. అక్కడే డివైడర్‌పై ఉన్న ఓ ముస్లిం కుటుంబానికి పెద్ద కుమారుడు ఆయాన్(5)ను చూస్తుండమని చెప్పి మసూద్ రైల్వే స్టేషన్ వైపు వెళ్లి కొద్దిసేపటికి భార్యను తీసుకొని రాగా.. పెద్ద కుమారుడు కనిపించలేదు. రాత్రి వరకు కూడా ఆచూకీ లేకపోవడంతో ఎవరో తమ పిల్లాడిని అపహరించుకు పోయారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఇన్‌స్పెక్టర్ వై.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. బాలుడు తప్పిపోయినట్లు కేసు నమోదు చేసి, వెతుకుతున్నామని చెప్పారు. కొందరు తమ పిల్లలను అమ్ముకుని, తర్వాత ఎవరో అపహరించారంటూ ఫిర్యాదు చేస్తున్నారని.. ఇది కూడా అదే కోవకు సంబంధించిన ఘటనగా పోలీసులు అనుమానిస్తున్నారు.



గుట్ట పైకి వెళ్లే మార్గం ముందు విశాలమైన మెట్లు



నిర్మాణాల కోసం తెచ్చిన రాళ్లు



అసంపూర్తిగా మెట్లు..

అభివృద్ధి చేస్తే ఆధ్యాత్మిక కేంద్రం..!

వరంగల్‌లోని గిర్మాజీపేట వద్ద ఉన్న గోవిందరాజుల గుట్టను అభివృద్ధి చేస్తే ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లనుంది. స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు అసంపూర్తి పనులు చూసి నిరాశ చెందుతున్నారు. ఎటు చూసినా రాళ్లు రప్పలు, పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి. గుట్ట పైకి ఎక్కి చూస్తే పరిసరాలన్నీ పచ్చదనంతో కనువిందు చేస్తాయి. వృద్ధులు పైకి వెళ్లి రావడానికి ఎస్కలేటర్ ఏర్పాటు చేస్తామని అప్పట్లో ప్రతిపాదనలు చేసినా.. అవి కార్యరూపం దాల్చలేదు.

ఈ విషయంపై ఆలయ ఈఓ రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. దాతలు, భక్తులు విరాళాలు ఇచ్చి తోడ్పాటు అందించాలని కోరారు.

– ఈనాడు, హనుమకొండ, న్యూస్‌టుడే, గిర్మాజీపేట

పంప్ ఆపరేటర్ మృతి

నెక్కొండ, న్యూస్‌టుడే: నెక్కొండ మండల కేంద్రంలో పంప్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న కురెల్లి సోమయ్య అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడి కుటుంబ సభ్యులను పంచాయతీ కార్యదర్శి సదానందం, తోటి ఉద్యోగులు శనివారం పరామర్శించి, పంచాయతీ కార్యాలయ నిధుల నుంచి రూ. 10 వేలు అందించారు. కార్మికుల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, మండల ఉపాధ్యక్షుడు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

మహిళ మెడలో పుస్తెలతాడు చోరీ

గీసుకొండ: ఎలుకుర్తిహవేలీ గ్రామంలో శనివారం గుర్తు తెలియని వ్యక్తి ద్విచక్ర వాహనంపై వచ్చి నాయకోటి లక్ష్మి మెడలోని పుస్తెలతాడును చోరీ చేసినట్లు బాధితురాలి కుటుంబ సభ్యులు తెలిపారు. లక్ష్మి ఉదయం మరో ఇద్దరు మహిళలతో కలిసి వ్యవసాయ చేను వద్దకు వెళ్లారు. పని ముగించుకుని వారు మధ్యాహ్నం ఇంటికి వస్తున్నారు. గుర్తుతెలియని వ్యక్తి ద్విచక్ర వాహనంపై లక్ష్మీపురం నుంచి ఎలుకుర్తిహవేలీ వైపునకు వస్తూ.. ఇందులో ఇద్దరు మహిళలను వాహనంపై తీసుకెళ్లి గ్రామంలో దింపాడు. తిరిగి ఆ వ్యక్తి లక్ష్మి దగ్గరికి వచ్చి మెడలో ఉన్న మూడు తులాల పుస్తెలతాడును లాక్కోవడానికి ప్రయత్నించగా.. ఆమె ప్రతిఘటించింది. దాడిచేసి పుస్తెలతాడును గుంజుకుని పారిపోయాడు.

ఆర్టీసీ బస్సు అద్దాలు ధ్వంసం

రాయపర్తి, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో గుర్తుతెలియని వ్యక్తి బస్సు అద్దాన్ని ధ్వంసం చేశాడు. చోదకుడు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం సూర్యాపేట డిపోకు చెందిన బస్సు హనుమకొండకు వస్తున్న క్రమంలో తొర్రూరు బస్టాండ్‌లో ఓ వ్యక్తి కదులుతున్న బస్సెక్కాడు. అనంతరం ఎందుకు బస్సు ఆపడం లేదంటూ చోదకుడితో ఘర్షణ పడి.. దిగి వెళ్లిపోయాడు. ఆ బస్సు రాయపర్తికి చేరుకోగానే మరో బస్సులో వచ్చిన అదే వ్యక్తి రాయితో చోదకుడిని కొట్టేందుకు యత్నించగా.. అద్దానికి తాకింది. అద్దం ధ్వంసం కాగా ఇద్దరు ప్రయాణికులకు గాయాలయ్యాయి.

రాయితీ బియ్యం పట్టివేత

మామునూరు, న్యూస్‌టుడే: ప్రజా పంపిణీ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ మామునూరు పోలీసులు శనివారం పట్టుకున్నారు. తిమ్మాపురం క్రాస్ రోడ్ సమీపంలోని పండరినాథ్ రైస్‌మిల్లులో అక్రమంగా నిల్వ చేసిన 70 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. యజమాని శ్రీరాం సతీష్ కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణవేణి తెలిపారు. పట్టుకున్న బియ్యాన్ని పౌర సరఫరాలశాఖ ఆర్ఐ స్వప్నకు అప్పగించినట్లు చెప్పారు.

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలి

పర్వతగిరి, న్యూస్‌టుడే: అభివృద్ధి పనుల్లో ప్రజలను భాగస్వాములను చేస్తూ స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని డీపీఓ రాంరెడ్డి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండలంలోని అనంతారం, శ్రీనగర్, మల్యా తండా, గుగులోతు తండా, జమాల్‌పురం, నారాయణపురం, దూపతండా గ్రామాలను శనివారం ఆయన సందర్శించారు. ఎంపీడీఓ శంకర్‌నాయక్, ఎంపీఓ పాక శ్రీనివాస్, ఏపీఓ సుశీల్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

'ఎమ్మెల్యే నాగరాజు క్షమాపణ చెప్పాల్సిందే!'

పర్వతగిరి, న్యూస్‌టుడే: మాదిగలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌ఛార్జి బిర్రు మహేందర్ మాదిగ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు ధర్మయ్య అధ్యక్షతన నిర్వహించిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

వర్ధన్నపేట: ఎస్సీ వర్గీకరణపై ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చేసిన అనుచిత వ్యాఖ్యలపై మాదిగ సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 30న వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో నిరసన సభ నిర్వహిస్తున్నట్లు నేతలు కుమారస్వామి, రవీందర్, శ్రీకాంత్ తెలిపారు.

జీవనశైలిలో మార్పులతోనే హృద్రోగాలు



ప్రదర్శనతో వివరిస్తున్న విద్యార్థులు

నర్సంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఆధునిక జీవనశైలిలో మార్పులతోనే హృద్రోగ సమస్యలు వస్తున్నాయని బాలాజీ విద్యా సంస్థల ఛైర్మన్ డా.రాజేంద్రప్రసాద్‌రెడ్డి అన్నారు. నర్సంపేట మండలం లక్నేపల్లి బిట్స్ కళాశాల నర్సింగ్ విభాగంలో ప్రపంచ గుండె దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. గుండె జబ్బులకు కారణాలను నర్సింగ్ విద్యార్థులు ప్రదర్శన రూపంలో వివరించారు.

జాషువా జయంతి



నర్సంపేటలో..

దుగ్గొండి, న్యూస్‌టుడే: కవి కోకిల దివంగత గుర్రం జాషువా జయంతి శనివారం మండలంలోని మహమ్మదాపురంలో ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు కాళీదాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

నర్సంపేట: నర్సంపేటలో దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు ప్రణయ్‌దీప్, సదానందం పాల్గొన్నారు.

నర్సంపేట నియోజకవర్గం

వృద్ధుల సంక్షేమానికి పాటుపడాలి

నర్సంపేట, న్యూస్‌టుడే: వయోవృద్ధుల సంక్షేమానికి ప్రతిఒక్కరూ పాటుపడాలని వయోవృద్ధుల సంఘం అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ నల్ల మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం నర్సంపేటలోని సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. నాయకులు రామారావు, జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎంపిక పోటీలు ప్రారంభం

నర్సంపేట, న్యూస్‌టుడే: నర్సంపేట ఎన్టీఆర్ మినీ స్టేడియంలో శనివారం క్రీడా ఎంపిక పోటీలను మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ సాంబయ్య ప్రారంభించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

కంచె ఏర్పాటును అడ్డుకున్న యువకులు

నర్సంపేట, న్యూస్‌టుడే: పాకాల మార్గంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన స్థలాన్ని కొందరు ఆక్రమించి కంచె వేస్తుండగా.. శనివారం యువకులు అడ్డుకున్నారు. 8 గుంటల భూమిలో రెండు వేర్వేరు భవనాల్లో నాలుగు తరగతి గదులను నిర్మించి 1-5 తరగతులను నిర్వహిస్తున్నారు. చాలా ఏళ్ల క్రితం నిర్మించిన భవనాలు కావడంతో శిథిలావస్థకు చేరిన ఒకదానిని రెండేళ్ల క్రితం తొలగించారు. మరో భవనం పైకప్పు స్లాబు పెచ్చులూడి పడుతుండగా.. జులైలో పాత స్లాబ్‌ను తొలగించి రేకులు వేశారు. పాఠశాల పరిసరాల నివాసాల వాళ్లు తమకు దారి ఉందని చెప్పి 8అడుగుల వెడల్పుతో పాఠశాలకు చెందిన స్థలంలో కంచె వేస్తుండగా అడ్డుకున్నారు. రికార్డుల ప్రకారం పాఠశాల స్థలాన్ని గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం



మాట్లాడుతున్న న్యాయమూర్తి శిరీష

నర్సంపేట, న్యూస్‌టుడే: కక్షిదారులకు సత్వర న్యాయం చేయడంతో పాటు న్యాయస్థానాల్లో పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించేందుకు లోక్ అదాలత్‌లు ఉపయోగపడుతాయని నర్సంపేట మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి శిరీష తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌ను పురస్కరించుకుని మండల న్యాయసేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం లోక్ అదాలత్ నిర్వహించారు. నర్సంపేట కోర్టు పరిధిలో మొత్తం 515 కేసులు పరిష్కారమైనట్లు తెలిపారు. బార్ అసోసియేషన్ బాధ్యులు పి.రవి, సునీత, న్యాయవాదులు, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.